• వెలుగులోకి అరుదైన శిల్పం

నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం ఎల్లూరు లో కాకతీయుల కాలం నాటి అరుదైన శిల్పం శనివారం వెలుగులోకి వచ్చింది. పురావస్తు పరిశోధకుడు, ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ సీఈవో శివనాగిరెడ్డి చరిత్ర ఆనవాళ్ల కోసం సురభి రాజుల సంస్థానంలో అన్వేషించారు. ఎల్లూరు జీపీ కార్యాలయ ఆవరణంలో ఉన్న విగ్రహాన్ని పరిశోధించగా కాకతీయుల కాలం నాటి వీరగల్లు ఆనవాళ్లు కనిపించడంతో కాకతీయుల కాలం నాటి శిల్పంగా గుర్తించారు. శిల్పంపై ఒక వైపు చెన్నకేశవుడు మరో వైపు యుద్ధ దృశ్యాలు, నాల్గోవైపు ఒక స్త్రీ ఆత్మహత్య దృశ్యాలు ఉన్నాయని వెల్లడించారు. ఇలాంటి అరుదైన శిల్పాన్ని జాగ్రత్తగా కాపాడుతున్న స్థానికులను అభినందించారు. – కొల్లాపూర్

పసిపాపను కాపాడిన 108 అంబులెన్స్ సిబ్బంది

సీపీఆర్ చేసి.. ప్రాణం నిలిపి

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 18 : అప్పుడే పుట్టిన పసిపాపకు 108 సిబ్బంది సీపీఆర్ చేసి కాపాడిన ఘటన మెదక్ పట్టణంలో శనివారం చోటుచేసుకుంది. మెదక్ ప్రభుత్వ దవాఖానలో అప్పుడే పుట్టిన పాప ఊపిరి ఆడక ఇబ్బంది పడుతుండడంతో 108 అంబులెన్స్‌లో హైదరాబాద్ నిలోఫర్ దవాఖానకు తరలించారు. మార్గమధ్యలో చిన్నారి గుండె ఆగిపోవడంతో అంబులెన్స్ టెక్నీషియన్ రాజు సీపీఆర్ చేశారు. అనంతరం నిలోఫర్ దవాఖానలో చేర్పించడంతో పాప ఆరోగ్యంగా ఉంది. టెక్నీషియన్ రాజు, పైలెట్ నవీన్‌ను జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ అభినందించారు.

మైనార్టీ గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

హైదరాబాద్, జనవరి 18 (నమస్తే తెలంగాణ): మైనార్టీ గురుకులాల్లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదలైంది. ఐదో తరగతి, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, ఇతర కాలేజీల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలతోపాటు 6,7,8 తరగతుల్లో ఖాళీల భర్తీకి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఈ మేరకు మైనార్టీ గురుకుల సొసైటీ శనివారం ప్రకటన విడుదల చేసింది. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఫిబ్రవరి 28వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. మైనార్టీ అభ్యర్థులకు ఫస్ట్ కమ్ ఫస్ట్ బేసిస్‌పై, ఇతర వర్గాలకు లక్కీడ్రా పద్ధతిలో సీట్ల కేటాయింపు ఉంటుందని తెలిపారు. సీవోఈల్లో ప్రవేశాలకు మాత్రం స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా ఎంపిక చేస్తామని సొసైటీ పేర్కొన్నది.

ఆపరేషన్ కగార్ పేరిట ఎన్‌కౌంటర్లు

హైదరాబాద్, జనవరి 18 (నమస్తే తెలంగాణ): ఆపరేషన్ కగార్ పేరిట ప్రభుత్వం ఆదివాసీలను ఎన్‌కౌంటర్లు చేస్తున్నదని పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నారాయణరావు మండిపడ్డారు. ఈ మేరకు శనివారం వారు ప్రకటన విడుదల చేశారు. గత రెండు, మూడు రోజులుగా వేలాది బలగాలతో పాటు డ్రోన్ బాంబులు, హెలికాప్టర్ల ద్వారా మెషిన్‌గన్లతో కాల్పులకు తెగబడుతున్నారని ఆరోపించారు. అలాంటి దాడుల్లోనే తెలంగాణ మావోయిస్టు పార్టీ కార్యదర్శి చనిపోయినట్టు ఆ పార్టీ సైతం ప్రకటనలో తెలిపిందని వివరించారు. ఇప్పటికైనా ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని, ఎన్‌కౌంటర్ పేరిట ఆదివాసీలను హత్యలు చేయడాన్ని ఉద్యమకారులు ఖండించాలని కోరారు. బడే చొక్కరావు ఎన్‌కౌంటర్, కగార్ పేరిట ఎన్‌కౌంటర్ల ముసుగులో చేస్తున్న హత్యలను పౌరహక్కుల సంఘం తరపున తీవ్రంగా ఖండించారు.

ఎమ్మెల్యే చెప్తేనే ఇల్లు!

ఇందిరమ్మ ఇండ్లలో కాంగ్రెస్ కార్యకర్తలకే తొలి ప్రాధాన్యం • స్థానిక ఎమ్మెల్యేల కనుసన్నల్లోనే లబ్ధిదారుల ఎంపిక

- మౌఖిక ఉత్తర్వులతో వ్యవహారం నడిపించేందుకు నిర్ణయం
- అభ్యంతరాల పరిశీలన పేరుతో లబ్ధిదారుల లిస్టు రెండు రోజులు రిజర్వ్‌లో పెట్టే వెసులుబాటు
- ఈ రెండు రోజుల్లోనే ఎమ్మెల్యేల రంగప్రవేశం
- కార్యకర్తలు, బంధుమిత్రుల పేర్లు ఖరారు చేస్తూ ఫైనల్ లిస్టు రూపకల్పన?



హైదరాబాద్, జనవరి18(నమస్తే తెలంగాణ): ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో కాంగ్రెస్ కార్యకర్తలకే తొలి ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు విశ్వసనీయంగా తెలిసింది. ప్రతి నియోజకవర్గం నుంచి సగటున 2.18 లక్షల దరఖాస్తులు రాగా, ఇండ్లు 3,500 మాత్రమే కేటాయించడంతో దరఖాస్తుదారుల్లో తీవ్ర ఆందోళన నెలకొన్నది. ఈ నేపథ్యంలో లబ్ధిదారుల ఎంపికలో ఫీల్డు సర్వే, గ్రామ సభల నివేదికలే కీలకమని చెప్తున్న ప్రభుత్వం, అంతిమంగా స్థానిక ఎమ్మెల్యేల ఆమోదం లేకుండా ఫైనల్ లిస్టును బయటపెట్టవద్దని జిల్లా ఇన్‌చార్జి మంత్రులకు, కలెక్టర్లకు మౌఖిక ఆదేశాలు ఇచ్చినట్టు విశ్వసనీయంగా తెలిసింది. దీనికి అనుగుణంగానే రెవెన్యూ, పంచాయితీరాజ్, గృహనిర్మాణ శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నట్టు సమాచారం. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ఇటీవల అడ్డగూడూరు మండలం లక్ష్మీదేవికాల్వ గ్రామంలో కార్యకర్తలతో మాట్లాడుతూ.. గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన తరువాతే మిగిలిన వారికి ఇస్తామని చెప్పడం గమనార్హం.

దరఖాస్తులు లక్షల్లో ఇచ్చేది 3,500

రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో కలిపి ఇందిరమ్మ ఇండ్ల కోసం 69,83,895 దరఖాస్తులు వచ్చాయి. ఈ లెక్కన ప్రతి నియోజకవర్గానికి సగటున 2.18 లక్షల మంది దరఖాస్తు చేస్తున్నారు. కానీ, రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మాత్రమే మంజూరు చేస్తున్నది. ఈ ఇండ్లలో కూడా గ్రామాలు, పట్టణాల వారీగా ఎక్కడెక్కడ ఎన్ని కేటాయించాలనే దానిపై అధికారులకు స్పష్టతలేదు. గ్రామాలు, పట్టణాలవారీగా మంజూరుచేసిన ఇండ్ల వివరాలను అధికారులు జిల్లా ఇన్‌చార్జి మంత్రికి సమర్పిస్తారు. వాటికి ఇన్‌చార్జి మంత్రి ఆమోదం తెలుపిన తర్వాతే.. ఏ గ్రామానికి, ఏ పట్టణానికి ఎన్ని ఇండ్లు ఇస్తారో స్పష్టత వచ్చే అవకాశం ఉన్నది. దీంతో అధికారులు రాజకీయ జోక్యాన్ని ఆశ్రయించినట్టు ప్రచారం జరుగుతున్నది. స్థానిక ఎమ్మెల్యే ఎలా చెప్తే అలా నడుచుకుంటున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతి నియోజకవర్గానికి సగటున 110 గ్రామాలు ఉన్నాయనుకుంటే, గ్రామానికి 32 ఇండ్లను మించి వచ్చే అవకాశం లేదు. ఈ 32 ఇండ్లను ఎవరికి ఇస్తారనే దానిపైనే చర్చ నడుస్తున్నది. లబ్ధిదారుల ఎంపికలో ఇందిరమ్మ కమిటీలు ప్రధానపాత్ర పోషించనున్నాయని ప్రభుత్వం పేర్కొన్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీకే పేరు మార్చి ఇందిరమ్మ ఇండ్ల కమిటీగా కలెక్టర్ కార్యాలయాలకు పంపించారు. కలెక్టర్లు ఈ జాబితాను ఆమోదించినట్టు ప్రతిపక్ష పార్టీలు ఇప్పటికే ఆధారాలతో సహా బయటపెట్టాయి.

అంతా ఎమ్మెల్యేల చేతుల్లోనే..

ప్రజాపాలనలోనే ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు ఆహ్వానించారు. ఇందుకోసం ప్రత్యేక యాప్‌ను రూపొందించారు. 32 జిల్లాల్లో కలిపి దాదాపు 69.83 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఈ నెల 16 నుంచి ఫీల్డ్ సర్వేయర్లు గ్రామాల్లో తిరిగి, ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నవారి వివరాలను నమోదు చేస్తున్నారు. దరఖాస్తుదారుల ఆధార్ నంబర్ ఆధారంగా సమగ్ర కుటుంబ సర్వేతో సరి పోల్చుతున్నారు. ఈ ప్రక్రియ ఈ నెల 20 వరకు కొనసాగుతుందని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. 20వ తేదీలోగా అర్హుల జాబితాను సిద్ధం చేయనున్నారు. ఈ నెల 21 నుంచి 22 వరకు నిర్వహించే గ్రామసభల్లో ఈ జాబితాలను ప్రదర్శించి లబ్ధిదారులను ఎంపికచేస్తారు. గ్రామసభలో లబ్ధిదారుల ఎంపిక అనంతరం 23,24 తేదీలను అభ్యంతరాల స్వీకరణ పేరుతో రిజర్వ్ చేసి పెట్టారు. ఇక్కడే రాజకీయం చొరబడుతుందని, గ్రామసభల్లో ఎంపికచేసిన లబ్ధిదారుల జాబితా కాపీని అనధికారికంగా స్థానిక ఎమ్మెల్యేలకు అందజేస్తారని, ఆయన చేసిన మార్పులు చేర్పులతోనే తుది జాబితా సిద్ధంచేస్తారని కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. ఎమ్మెల్యేలు ఓకే చెప్పిన తరువాతనే లబ్ధిదారుల జాబితాను కలెక్టరేట్‌కు పంపించాలని, దానిని మాత్రమే తుది జాబితాగా 26వ తేదీలోపు ప్రకటించాలని ముఖ్యనేత నుంచి మౌఖిక ఆదేశాలు అందినట్టు విశ్వసనీయంగా తెలిసింది.

సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం అక్బర్‌పేట-భూంపల్లి మండల కేంద్రంలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

దుబ్బాకలో ప్రొటోకాల్ రగడ

- అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రొటోకాల్ పాటించని కాంగ్రెస్ నేతలు
- బీఆర్‌ఎస్ కార్యకర్తపై చేయి చేసుకున్న సీఐ
- సీఐపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాక, జనవరి 18 : సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గంలో మళ్లీ ప్రొటోకాల్ రగడ చోటుచేసుకుంది. శనివారం దుబ్బాక నియోజవర్గంలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాలలో స్థానిక ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డితో కలిసి దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. చేగుంటలో నిర్వహించిన కల్యాణలక్ష్మి, దీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు చెరుకు శ్రీనివాస్‌రెడ్డి సభావేదికపైన కూర్చోవడంపై బీఆర్‌ఎస్ నాయకులు అభ్యంతరం తెలిపారు. అనంతరం నియోజకవర్గంలోని అక్బర్‌పేట-భూంపల్లి మండలకేంద్రంలో ఆరోగ్యకేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమం వద్ద అధికారులు ప్రొటోకాల్ పాటించలేదని, ఓడిపోయిన కాంగ్రెస్ నాయకులతో ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం సరికాదని బీఆర్‌ఎస్ శ్రేణులు రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ కార్యకర్త పడాల నరేశ్‌పై దుబ్బాక సీఐ శ్రీనివాస్ బహిరంగంగా చేయి చేసుకోవడంపై దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ నాయకులపై కక్షపూరితంగా వ్యవహరించడం సరికాదని ఎమ్మెల్యే మండిపడ్డారు.

ప్రొటోకాల్ పాటించాలి

చేగుంట, జనవరి 18 : ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రొటోకాల్ పాటించాలని, చిల్లర రాజకీయాలు మానుకోవాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి సూచించారు. చేగుంట మండలం వడియారంలో మంత్రి కొండా సురేఖ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు చెరుకు శ్రీనివాస్‌రెడ్డి వేదిక మీదికి రావడంతో ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డితో పాటు బీఆర్‌ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో మంత్రి సురేఖ జోక్యం చేసుకొని శ్రీనివాస్‌రెడ్డిని వెనక్కి పంపారు.

ఔట్‌సోర్సింగ్‌కు గ్రూప్-2 పేపర్ల తయారీ!

- ఓ సంస్థకు కట్టబెట్టిన కమిషన్.. రూపకల్పన, ముద్రణ బయటే..
- ఫలితంగా ప్రశ్నల్లో తప్పులు.. ప్రాథమిక కీలో మూడు ప్రశ్నలు డిలీట్
- 'కీ' పై అభ్యంతరాల తర్వాత మరికొన్నింటిపై ఎఫెక్ట్ పడే అవకాశం

హైదరాబాద్, జనవరి 18 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో అత్యంత కీలకమైన పోస్టుల భర్తీకి నిర్వహించిన గ్రూప్-2 పరీక్షల ప్రశ్నపత్రాల తయారీ బాధ్యతలను టీజీపీఎస్సీ ఔట్‌సోర్సింగ్‌కు అప్పగించింది. ఏ సంస్థకు కట్టబెట్టింది, ఎవరికిచ్చిందన్నది మాత్రం కమిషన్ అత్యంత గోప్యంగా ఉంచింది. ప్రశ్నపత్రాల రూపకల్పనతోపాటు ముద్రణ, ప్యాకింగ్, రవాణా బాధ్యతలనూ ఔట్‌సోర్సింగ్‌కే అప్పగించింది. దీంతో గోప్యత ప్రశ్నార్థకంగా మారిందని, ఆ సంస్థ ప్రశ్నలను లీక్‌చేసి ఉంటే పరిస్థితి ఏంటని నిరుద్యోగులు ప్రశ్నిస్తున్నారు.

మూడు ప్రశ్నల తొలగింపు..

ప్రశ్నపత్రాల తయారీ ఔట్‌సోర్సింగ్‌కు ఇవ్వడంతో అనేక తప్పులు వెలుగుచూశాయి. శనివారం ప్రాథమిక 'కీ'ని విడుదల చేయగా.. మూడు పేపర్లలో ఒక్కో ప్రశ్న చొప్పున మూడు ప్రశ్నలను కమిషన్ తొలగించింది. పేపర్-1లో 73వ ప్రశ్న, పేపర్-2లో 30వ ప్రశ్న, పేపర్-4లో 123వ ప్రశ్నను తొలగించారు. దీంతో మొత్తం 600 మార్కులకు బదులు 597 మార్కులనే పరిగణిలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ప్రాథమిక 'కీ'పై అభ్యంతరాల తర్వాత మరికొన్ని ప్రశ్నలపై ఎఫెక్ట్ పడనున్నదని నిపుణులు పేర్కొంటున్నారు.

తీవ్ర విమర్శలు..

టీజీపీఎస్సీకి చైర్మన్, సెక్రటరీ సహ ఐదుగురు సభ్యులు, రెగ్యులర్ ఉద్యోగులు, సబ్జెక్టు నిపుణులు ఉన్నారు. అయినా పేపర్ల తయారీని ఔట్‌సోర్సింగ్‌కు ఇవ్వడంపై విమర్శలొస్తున్నాయి. అంతేకాకుండా పరీక్షల్లో దాదాపు 13 ప్రశ్నలు ఏపీకు సంబంధించినవి ఇచ్చారు. దీనిపై టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం స్పందిస్తూ.. 'ఆ ప్రశ్నలు లేకుండా ఉండాల్సింది' అని వ్యాఖ్యానించడం గమనార్హం.

ఎస్సీ వర్గీకరణ తేలేదాక కొత్త డీఎస్సీ లేనట్టే!

ముగిసిన టెట్ పరీక్షలు

హైదరాబాద్, జనవరి 18 (నమస్తే తెలంగాణ) : కొత్త డీఎస్సీ కోసం ఎదురుచూస్తున్న వారిపై కాంగ్రెస్ ప్రభుత్వం వ్యూహాత్మక మోసానికి ఒడిగట్టింది. నోటిఫికేషన్ల నుంచి తప్పించుకునేందుకు ఎస్సీ వర్గీకరణ చిక్కును ముందుకు తెచ్చింది. 6 వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని గతంలో ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఎస్సీ వర్గీకరణ తేలేదాక నోటిఫికేషన్ ఇవ్వలేమని ఓ ఉన్నతాధికారి వ్యాఖ్యానించారు. శనివారం టెట్ పరీక్షలు ముగిశాయి. ఫిబ్రవరి 5న ఫలితాలు విడుదల కానున్నాయి. ఫలితాలు విడుదలైనా నిరుద్యోగులకు నిరాశే మిగలనున్నది.

మార్క్‌ఫెడ్ చైర్మన్ అవినీతిపై కాంగ్రెస్ నేత దీక్ష

అంకాపూర్‌లో సొంత పార్టీ నేత నిరసనతో కలకలం

ఆర్మూర్‌టౌన్, జనవరి 18: మార్క్‌ఫెడ్ చైర్మన్, అంకాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మార గంగారెడ్డి అవినీతిని నిరసిస్తూ అదే గ్రామానికి చెందిన రైతు, కాంగ్రెస్ నాయకుడు వినోద్‌రెడ్డి శనివారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుడి అవినీతికి వ్యతిరేకంగా అదే పార్టీ నేత దీక్ష చేపట్టడం నిజామాబాద్ జిల్లాలో చర్చనీయాంశమైంది. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలం అంకాపూర్ సొసైటీకి సంబంధించిన లెక్కలను చూపడం లేదని వినోద్‌రెడ్డి దీక్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంకాపూర్‌లోని సొసైటీకి చెందిన గోదాం అమ్మిన డబ్బులు రూ.25 లక్షలు, విరాళంగా వచ్చిన రూ.5 లక్షలకు సంబంధించిన లెక్కలు చూపించడం లేదని విమర్శించారు. రూ.30 లక్షలకు సంబంధించిన లెక్కలు చూపించాలని గత నెలలో పీఏసీఎస్ కార్యదర్శికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. దీంతో సొసైటీ చైర్మన్ మార గంగారెడ్డి ఆగ్రహానికి గురై వీడీసీకి ఫిర్యాదు చేశాడని, దీంతో వీడీసీ సభ్యులు తనకు జరిమానా విధించారని ఆవేదన వ్యక్తంచేశారు. అదే సమయంలో గంగారెడ్డి వచ్చే నెలలో లెక్కలు చూపుతామని వీడీసీకి హామీ ఇవ్వడంతో తాను రాజీ పడినట్టు తెలిపారు. నెల రోజులు గడుస్తున్నా లెక్కలు చూపించక పోవడంతోనే దీక్షకు దిగినట్టు వినోద్‌రెడ్డి వివరించారు.

కొండారెడ్డిపల్లి పంచాయతీకి సీఎం రేవంత్ తండ్రి పేరు

హైదరాబాద్, జనవరి 18 (నమస్తే తెలంగాణ): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంతూరైన నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామపంచాయతీ భవనానికి ఆయన తండ్రి ఎనుముల నర్సింహారెడ్డి పేరు పెట్టడం చర్చనీయాంశమైంది. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో కొండారెడ్డిపల్లిలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక అదనంగా ఎస్‌డీఎఫ్ (స్టేట్ డెవలప్‌మెంట్ ఫండ్స్) కింద రూ.73 లక్షలు కేటాయించి భవనాన్ని పూర్తి చేశారు. గత దసరా పండుగ రోజు సొంతూరికి వచ్చిన సందర్భంగా రేవంత్‌రెడ్డి పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ నిధులతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనానికి రేవంత్ తండ్రి పేరు పెట్టడంపై ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. అత్త సొమ్ము అల్లుడు దానం చందంగా.. ప్రభుత్వ నిధులను స్వకార్యానికి వెలగబెడుతున్నారని ప్రజలు తీవ్ర విస్మయం చెందుతున్నారు.

పొదుపు అంటూనే దుబారా!

- నియామక పత్రాల పంపిణీ పేరుతో సభలు
- ఒక్కో సభకు 15 లక్షల నుంచి కోట్లలో బిల్లు

శనివారం ఉద్యోగ నియామక పత్రాలు అందజేసేందుకు సచివాలయం ఎదుట రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన టెంట్లు, లైట్లు, డెకరేషన్, ఫ్లెక్సీలతో కూడిన భారీ వేదిక

హైదరాబాద్, జనవరి 18 (నమస్తే తెలంగాణ): 'రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు. వచ్చే ఆదాయం అప్పులు, వడ్డీలు, జీతాలకే సరిపోతున్నది. అందుకే వీలైనంత వరకు పొదుపు చేస్తూ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నాం' అంటూ సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ముఖ్యనేతలు పదే పదే చెప్తున్నారు. 'పొదుపు' మంత్రంలో భాగంగా సీఎం కాన్వాయ్‌లో కార్ల సంఖ్యను తగ్గించామని ప్రభుత్వ వర్గాలు గొప్పగా ప్రకటించాయి. "విలాసాలకు, అనవసర ఖర్చులకు ప్రజాధనాన్ని ఒక్కపైసా కూడా ఖర్చు పెట్టం" అని డిప్యూటీ సీఎం, ఆర్థికశాఖ మంత్రి భట్టివిక్రమార్క శనివారం ఓ సమావేశంలో తెలిపారు. కానీ ప్రభుత్వ పెద్దలు చెబుతున్న మాటలకు చేతలకు పొంతన కనిపించడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ఇదేనా పొదుపు మంత్రం!

ప్రభుత్వం పొదుపు అంటూనే దుబారా ఖర్చు చేస్తున్నదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉద్యోగ నియామక పత్రాల పంపిణీ పేరుతో చేస్తున్న హడావుడిపై మండిపడుతున్నారు. ఇందుకు శనివారం సచివాలయం ఎదుట జరిగిన కార్యక్రమమే ఉదాహరణ. విద్యుత్‌శాఖ పరిధిలో 112 మందికి నియామక పత్రాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సచివాలయం ముందున్న రాజీవ్‌గాంధీ విగ్రహం ఎదుట ఓ కార్యక్రమం నిర్వహించింది. భారీ వేదికతో నిర్వహించిన సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క పాల్గొని నియామకపత్రాలు అందజేశారు. దాదాపు రూ.20 లక్షల ఖర్చయిందని ప్రభుత్వవర్గాలే చెబుతున్నాయి. ప్రజాభవన్‌లోనో, సచివాలయంలోనో నిర్వహించాల్సిన కార్యక్రమాన్ని ఆర్భాటంగా బయట ఏర్పాటు చేయడమేంటని ఉద్యోగ సంఘాల నేతలు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ వచ్చినప్పటి నుంచి భారీ సభలు పెట్టి నియామకపత్రాలు పంపిణీ చేయడం పరిపాటిగా మారిందని, కొన్ని సభలకు కోట్లు ఖర్చు చేసిన ఉదాహరణలు ఉన్నాయని, ఇదేనా సర్కారు పొదుపు సూత్రమని మండిపడుతున్నారు.

మనువాద పార్టీలతో జాగ్రత్తగా ఉండాలి

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్

మాట్లాడుతున్న వంగపల్లి శ్రీనివాస్

ముషీరాబాద్, జనవరి 18 : ఎస్సీ వర్గీకరణకు అడ్డంకిగా ఉన్న మనువాద పార్టీలతో మాదిగలు జాగ్రత్తగా ఉండాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్‌మాదిగ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పిన సామాజిక న్యాయం అంటే.. సమాన పంపిణీ అని, కచ్చితంగా ఎస్సీ వర్గీకరణ జరిగి తీరాల్సిందేనని స్పష్టంచేశారు. విద్యానగర్‌లోని సంస్థ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కమిషన్లు అన్నీ వర్గీకరణకు అనుకూలంగా ఉన్నప్పటికీ అమలు ఎందుకు నోచుకోవడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. మాదిగ, ఉపకులాల, దళిత వ్యతిరేక మనువాద పార్టీలు వర్గీకరణకు అడ్డుపడుతున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో 30 ఏండ్లుగా సాగుతున్న ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి మనువాద పార్టీలు మద్దతు పలికి రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలని కోరారు. తక్షణమే ఎస్సీ వర్గీకరణ జరగకపోతే ఆ పార్టీలకు బుద్ధి చెప్పేందుకు మాదిగలు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు బంగారు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు శ్యామ్‌రావు, ఎమ్మెస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొల్లూరు వెంకట్, వర్కింగ్ ప్రెసిడెంట్ చందు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుమలేశ్, యూనివర్సిటీల ఇన్‌చార్జి జన్నారపు జీవన్, ఓయూ అధ్యక్షుడు ఎల్ నాగరాజు, హైదరాబాద్ అధ్యక్షుడు కానుగంటి సురేశ్, నాయకులు మణి, ఫణి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గుడారాల తొలగింపు ఉద్రిక్తం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల కేంద్రంలోని మల్లారం కాలనీలో అసంపూర్తి డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణాల మధ్య గుడారాలు వేసుకున్న పలు కుటుంబాలను పోలీసులు, రెవెన్యూ అధికారులు శనివారం బలవంతంగా ఖాళీ చేయించారు. దీంతో వారు ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు యత్నించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. తోపులాటలో ఓ మహిళ స్పృహ తప్పి పడిపోయింది. రెవెన్యూ అధికారులు తొలగిస్తుండగా అడ్డువచ్చిన మహిళలను ఈడ్చుకుంటూ వెళ్లి పోలీసు వాహనంలోకి ఎక్కించారు. – దమ్మపేట

RELOADED VERSION FROM TODAY IN THEATRES
మల్టిప్లెక్స్ టికెట్ ధర : 295/- 150/-, 350/- 200/-
సింగిల్ స్క్రీన్స్ టికెట్ ధర : 112/-, 90/-, 55/-,

సంధ్య 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 10.00,2.00,6.00,10.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
MYTHRI THEATRES విమల్ 70 - బాలానగర్ 8.00AM 64 Channel Dolby Atmos 4k Laser Projection Centrally Air Conditioned
MYTHRI THEATRES రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 10.45,2.45
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట
PVR పివిఆర్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ - మూసారంబాగ్
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
MIRAJ మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
MIRAJ మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్
MIRAJ మీరజ్ సినిమాస్ - చందానగర్
Cinépolis లూలూ మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి
Cinépolis డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్
Cinépolis టిఎన్ఆర్ ఎ/సి - కొంపల్లి
AMR ఎఎంఆర్ - మౌలాలి
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
AAA ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్
MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్
MOVIETIME యస్ఎల్‌టి - గచ్చిబౌలి
TIVOLI టివోలి - సికింద్రాబాద్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
పివిఆర్‌యస్2 - వరంగల్
MYTHRI THEATRES శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్
MYTHRI THEATRES కెపియస్ (ఆదిత్య) - ఖమ్మం 11.00AM
సియస్ గెలాక్సీ ఎ/సి - ఖమ్మం
MYTHRI THEATRES వెంకటేశ్వర - కరీంనగర్ 11.00AM
పివిఆర్ వేణు - నిజామాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
వెంకటరమణ - సిరిపూర్‌కాగజ్‌నగర్
కమల 70 ఎ/సి - బైంసా
శాంతి 70 ఎ/సి - మరిపెడ
రంగ ఎ/సి - కోదాడ
దర్శన్ 70 ఎ/సి - కామారెడ్డి
హిందీ వెర్షన్
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ
Cinépolis సుధ - శాలిబండ
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX సత్యనెక్లిస్ మాల్స్ ఎ/సి - కవాడిగూడ
MYTHRI MOVIE DISTRIBUTORS LLP